ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
శుక్రవారం 2 ఫిబ్రవరి 2026 www.prajaswaramdailly.com 4 PM



# స్పెషల్ శానిటేషన్ డ్రైవ్

అమీన్‌పూర్,జనవరి 02(ప్రజా స్వరం) గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అమీన్‌పూర్ సర్కిల్‌లో నిర్వహిస్తున్న స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ భోర్ఖడే హేమంత్ సహదేయోరావు, అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ డి. ప్రదీప్ కుమార్ పర్యటించారు.బీరంగూడ, అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని పార్కుల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను వారు క్షుణ్ణంగా పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పార్కులు, ఖాళీ స్థలాల్లో మరిన్ని చెట్లు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో DEE వెంకటరమణ, ఆఫీస్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.




## 15 కోట్లతో అభివృద్ధి

# పనులకు శ్రీకారం

### తూప్రాన్ మున్సిపల్ 16 వార్డులో .. కమిషనర్ గణేష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హాజరు

**తూప్రాన్ జనవరి2 పూర్ణరాజు ప్రతినిధి (ప్రజాస్వరం)** తూప్రాన్ పట్టణంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ఆధ్వర్యంలో 16 వార్డులలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. వార్డులలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు చేపట్టడానికి రూ. 15 కోట్లు మంజూరయ్యాయి. టెండర్ పనులు పూర్తి కావడంతో నిర్మాణ పనులకు కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా మాజీ కౌన్స్ లర్ నారాయణ గుప్తా శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ కృష్ణ భగవాన్ రెడ్డి విశ్వరాజ్ దీపక్ రెడ్డి నాగరాజు గౌడ్ శ్రీకాంత్ రెడ్డి తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ లక్ష్మణ్ వెంకట్ గౌడ్ నర్సింగరావు రాము నగేష్ ఉమర్ హాజరు హసన్ షెకిల్ తదితరులు పాల్గొన్నారు



# ఆలయ అభివృద్ధికి విద్యాసాగర్ ఆర్థిక సహాయం

మనోహరాబాద్ / శివంపేట ( ప్రజాస్వరం ) : మెదక్ జిల్లా శివంపేట మండలం లోని సికింద్లపూర్ శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి మనోహరాబాద్ మండలం కాళ్లకల్ గ్రామానికి చెందిన సోషల్ వర్కర్ నేతి కుంట భవాని విద్యాసాగర్ రూ. 5 వేలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రతి నూతన సంవత్సరం రోజున ఆలయానికి 5000 రూపాయలు అందజేయడం జరుగుతుందని అందుకు తనకు ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని సూచించారు. లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకుంటే ఎన్నో పుణ్యాలు లభిస్తున్నట్లు నమ్ముతున్నానని తెలిపారు. రానున్న కాలంలో ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అందుకు స్వామివారు తనకు అవకాశం కల్పించాలని భగవంతున్ని కోరుతున్నట్లు విద్యాసాగర్ తెలిపారు.

### అమీన్ పూర్ సర్కిల్ లో విలీనాన్ని నిరసిస్తూ

# బీఆర్ఎస్ ధర్నా




బొల్లారం,జనవరి 02 ( ప్రజా స్వరం ) బొల్లారం జిహెచ్ఎంసి డివిజన్ 272 పరిధిలోని గాంధీ బొమ్మ సమీపంలో బొల్లారం పోలీస్ స్టేషన్ ను రద్దు చేసి అమీన్ పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో విలీనం చేయడాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ శ్రేణులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. జిన్నారం జెడ్పిటిసి కొలన్ బాల్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.40 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన బొల్లారం పోలీస్ స్టేషన్ ను తొలగించడం అన్యాయమని బిఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బొల్లారం పరిధిలో సుమారు 25 కాలనీలు, 70 వేలకు పైగా జనాభా, 350 పరిశ్రమలు ఉన్నాయని, ఇటువంటి కీలక ప్రాంతాన్ని పోలీస్ స్టేషన్ లేకుండా చేయడం వల్ల ప్రజలకు భద్రత లేకుండా పోయిందని తెలిపారు.ప్రస్తుతం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన ప్రతి విషయానికీ అమీన్ పూర్ కు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీని వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బొల్లారంలో 80 శాతానికి పైగా వలస కుటుంబాలు నివసిస్తుండగా, ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు కూడా ఎక్కువ సంఖ్యలో ఉండడం వల్ల పోలీసుల రక్షణ అత్యవసరమని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి ఐడిఏ బొల్లారంలో పోలీస్ స్టేషన్ ను పునరుద్ధరించాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ కొలన్ రవీందర్ రెడ్డి, బొల్లారం మాజీ కౌన్సిలర్లు వి.వేణుపాల్ రెడ్డి, టీ.సాయి కిరణ్ రెడ్డి, బీరప్ప యాదవ్, సతీష్, శ్రీకాంత్ యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు బి.జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రత్నం, యాదగిరి, మాజీ ఎంపీటీసీలు, మాజీ వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### విద్యుత్ దీపాల మరమ్మతుల కోసం

# క్రేన్ ప్రారంభం

**కమిషనర్ గణేష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి**

**తూప్రాన్ జనవరి2 పూర్ణరాజు ప్రతినిధి (ప్రజాస్వరం)** తూప్రాన్ మున్సిపాలిటీ వీధి దీపాల మర్మత్తుల కోసము 30 లక్షల తో కొనుగోలు చేసిన క్రేన్ ను. మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి ప్రారంభించారు. 16 వార్డులలో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాచారం గుట్ట చైర్మన్ రవీందర్ గుప్తా మాజీ కౌన్స్ లర్ నారాయణ గుప్తా శ్రీశైలం గౌడ్ శ్రీనివాస్ కృష్ణ భగవాన్ రెడ్డి విశ్వరాజ్ దీపక్ రెడ్డి నాగరాజు గౌడ్ శ్రీకాంత్ రెడ్డి తుమ్మెట శ్రీనివాస్ యాదవ్ లక్ష్మణ్ వెంకట్ గౌడ్ నర్సింగరావు రాము నగేష్ ఉమర్ హాజరు హసన్ షెకిల్ తదితరులు పాల్గొన్నారు.

